3.6.4.1 Number of employees and learners participating in extension activities conducted by the Institution with Government Organizations, Non-Government Organizations and Programmes such as Swachh Bharat, AIDS Awareness, Gender issues, Rights of PwD year wise during the last five years

| | | |
|---|---|---|
| **Haritha Haram Plantation** | **Telangan State Governament** | **2018** |





## అంబేద్కర్ యూనివర్శిటీలో హరితహారం

అంబేద్కర్ వర్శిటీలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొ॥కే.సీతారామారావు పాల్గొని మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్, ప్రొ.సి.వెంకటయ్య, డైరెక్టర్స్, డీన్స్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ స్టాఫ్ సభ్యులు పాల్గొని సుమారు వెయ్యి (1000) మొక్కలు నాటారు.

| Constitution day celebrations | Faculty of Social Science-DrBRAOU | 2018 | 60 |
|---|---|---|---|

# రాజ్యాంగ పరిరక్షణ ప్రజల బాధ్యత - డా॥ క్షీర సాగర్

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

కొన్ని శక్తులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కాలరాస్తున్నారని డా॥బి.ఆర్.అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ (ఔరంగాబాద్) మాజీ ప్రిన్సిపాల్ డా॥ఆర్.కె.క్షీరసాగర్ ఆందోళన వ్యక్తం చేవారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతిని పురస్కరించుకొని విశ్వవిద్యాలయం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన 'ద కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా, ఫిలాసఫీ, ఛాలెంజెస్ అండ్ సొల్యూషన్' అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. రాజ్యాంగానికి తుది రూపునిచ్చే క్రమంలో అంబేద్కర్ ఎదుర్కొన్న సవాళ్ళను, రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మొదట్లో సమస్యలను, ప్రస్తుత సమయంలో రాజ్యాంగం అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన సమగ్రంగా వివరించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొ॥సి.వెంకటయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న అకాడమిక్ డైరెక్టర్ ప్రొ॥కిరణ్మయి, తదితరులు ప్రసంగించారు.



అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| Mhatma Jyothirao Phule birth annuarsry | BC cell- Braou | 2018 | 20 | 60 |

## Mahatma Jyothi Rao Phule Birth Anniversary Celebrations At BRAOU



Dr. BRAOU organized Mahatma Jyothirao Phule Birth Anniversary Celebration at its campus as part of his 192nd Birthday Celebrations on April 11, 2018.

Prof. K. Seetharama Rao, Vice-Chancellor, BRAOU, Prof. Y.S. Kiranmayi, Director (Academic) Prof. C. Venkataiah, Registrar and Dr. P. Venkata Ramana, (B.C Cell) Co-ordinator. The Employees' of the University, Directors, Deans, Heads of Branches, Teaching and Non-Teaching Staff Members representatives of all service associations have attended and garlanded the Portrait of Mahatma Jyothirao Phule and offered floral tributes.

| | | |
|---|---|---|
| **telangana state formation day celebrations** | **DrBRAOU** | **2018** |

# ప్రణాళిక ప్రకారమే తెలంగాణ అభివృద్ధి : టంకశాల అశోక్

## అంబేద్కర్ వర్శిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావోత్సవాలు






సమాజంలో అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా శనివారం డా॥బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. "తెలంగాణ రాష్ట్ర అవతరణ : అభివృద్ధి గమనం " అనే అంశంపై ప్రసంగించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి సబ్బండ వర్గాలు ఎలా అయితే ఏకమయ్యాయో, అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధే తెలంగాణ అభివృద్ధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతం, ముఖ్యంగా రైతు కుటుంబాలపై ప్రభుత్వాలు దృష్టి సారించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా పేర్కొన్నారు. తెలంగాణలో వైద్య విధానం బాగుందని, విద్యావిద్యానంపై ఇంకా దృష్టి సారించాల్సి ఉందని అన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ వైస్-ఛాన్స్‌లర్ ప్రొ॥కె.సీతారామారావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పరిస్థితులను, గత 4 సంవత్సరాలుగా తెలంగాణ అభివృద్ధి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. తెలంగాణలోని పేదవర్గాల్లో ఉన్నత విద్యావ్యాప్తికి తమ విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ॥సి. వెంకటయ్య, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ॥వై.ఎస్. కిరణ్మయి పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. రేలారే ప్రసాద్ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

| | | |
|---|---|---|
| **Woorld environmental Day celebrations** | **Faculty of Science** | **2018** |



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని డా॥ బి.ఆర్. అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ॥ కె. సీతారామారావు, రిజిస్ట్రార్ ప్రొ॥ సి. వెంకటయ్య, పలువురు డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని తమవంతుగా ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఎన్విరాన్‌మెంటల్ విభాగం ప్రొ॥ పి. మధుసూధన్ రెడ్డి, ఇంజనీరింగ్, హార్టికల్చర్ విభాగల సిబ్బంది పర్యవేక్షించారు.

| | | |
|---|---|---|
| **300KWP plant inauguration at BRAOU** | **TRANSCO & GENCO** | **2018** |

# 300 KWP SOLAR POWER PLANT INAUGURATED AT BRAOU

The Chief Guest Sri. D. Prabhakar Rao, Chairman & Managing Director Telangana State, TRANSCO & GENCO, Chief Guest, inaugurated the "NEW 300 KWP SOLAR POWER PLANT" in the Roof Top of the Administrative building at the University Campus.

Prof. K. Seetharama Rao, Vice-Chancellor, Dr. BRAOU presided over the function and informed that BRAOU is the first University in the Telangana State to install Solar Power Plant. The installed Solar plant helps in reducing approximately 284 tones of $CO_2$ emissions into the atmosphere and generate about 4.5 lakh units per annum thereby reducing the power consumption from grid to equivalent amount. The Solar plant has the ability to Synchronize with diesel Generator during the times of power outrages thereby partially supporting the loads and reducing the Diesel consumption.

The solar plant has the ability to Synchronize with the grid and export the power during low consumptions or no load days thereby availing the benefit under Net-Metering policy. The varsity has spend 1.4 Crore towards the installation and it will receive 25 percent on the expenditure as an incentive from the Government of India.

Prof.T.Papi Reddy, Chairman, Telangana State Council of Higher Education, Government of Telangana and Sri. N. Janaiah, Vice-Chairman & Managing Director, Telangana State, REDCO, were the Guests of Honor. Prof. C. Venkataiah, Registrar, Dr. BRAOU, welcomed the gathering. The programme was attended by the Directors, Deans, Heads of Branches, Teaching and Non-Teaching Staff Members. Dr.P.Venu Gopal Reddy, PRO,BRAOU proposed the vote of thanks.







| | | | |
|---|---|---|---|
| **Plantation at BRAOU Campus** | **DrBRAOU** | **2019** | **20** |

# SRI C.PARTHASARATHI, IAS, PLANTED THE SAPLINGS AT BRAOU CAMPUS



BRAOU News August 3, 2019: Sri. C. Parthasarathi, IAS, principal Secretary, Agriculture, Animal Husbandry and Co-operation Department, In-Charge Vice-Chancellor of Dr. B. R. Ambedkar Open University (BRAOU) planted the saplings at its University Campus, Jubilee Hills on Saturday. He said that planting of Sapling is a pleasure and people need to be more aware of the environment. He said that we have an obligation to protect the earth and the environment that sustains us. The Vice Chancellor came to the University campus for the first time after he assumed charge as BRAOU In-charge Vice-Chancellor. He subsequently had a meeting with the Directors. Dr. G. Laxma Reddy, In-Charge Registrar, Prof. A. Sudhakar Director (Academic) and other Directors were present in the meeting.

| | | |
|---|---|---|
| **Prof. JayaShanker birthannuarsiry** | **TSHEC-hyd** | **2019** |

# తెలంగాణే శ్వాసగా ప్రొ॥ జయశంకర్ జీవితం: ప్రొ॥ టి.పాపి రెడ్డి

## అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా ప్రొ॥ జయశంకర్ జయంతి





అంబేద్కర్ వర్సిటీ, ఆగష్టు 6, 2019: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ॥ కే.జయశంకర్ సర్ 85వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ॥ టి.పాపిరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రొ॥ జయశంకర్ సర్‌కు నివాళి అర్పించి "తెలంగాణ సాధనలో ప్రొ॥ జయశంకర్ పాత్ర" అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితం నుంచి తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ ఏర్పాటే తన జీవితాశయంగా ప్రొ॥ జయశంకర్ జీవించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అన్ని దశల్లోని ఉద్యమాల్లో జయశంకర్ సర్ పాత్ర ఉందని, ఆ అనుభవమే తెలంగాణ తుది దశ ఉద్యమాన్ని ముందుకు నడిపించేలా చేసిందన్నారు. ఏనాడూ పదవులను ఆశించలేదని, వచ్చిన పదవులను తిరస్కరించడమే కాకుండా తెలంగాణ ఏర్పాటే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ (అకాడమిక్) ప్రొ॥ ఏ.సుధాకర్, ఇంచార్జ్ రిజిస్ట్రార్, డా. జి.లక్ష్మారెడ్డి మాట్లాడతూ ప్రొ॥ జయశంకర్ సర్ సేవలను, ముందు చూపు ధోరణిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపకులపతి ప్రొ॥ కే.సీతారామారావు, మాజీ రిజిస్ట్రార్ ప్రొ॥ సి.వెంకటయ్య, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రొ॥ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఉద్యోగులు నివాళి అర్పించారు.






# కాళోజీ పీడిత పక్షాల గొంతుక : ప్రొ॥ కాత్యాయని

## అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా తెలంగాణ ప్రజాకవి కాళోజీ జయంతి




**అంబేద్కర్ వర్సిటీ, సెప్టెంబర్ 18, 2019:** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు సమాజంలో పీడిత పక్షాల గొంతుక అయి కవిత్వం రాసేవారని, ఎల్లప్పుడు పాలక పక్షాలను ప్రశ్నించేవారని కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ మాజీ ఆచార్యులు కాత్యాయని కేతవరపు పేర్కొన్నారు. కాళోజీ స్మారకోపన్యాసాన్ని విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని "కాళోజీ సాహిత్యం -ప్రజస్వామిక విలువలు" అనే అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ కాళోజీ ప్రజాకవి అని, పోరాట, ఆరాటకవి అని వివరించారు. తెలంగాణ ప్రజా సమస్యలే తన సమస్యలుగా కవిత్వం రాసేవారన్నారు. కాళోజీ కవిత్వం పౌరుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యాన్ని ప్రశ్నించేదిగా ఉండేదని, సమకాలీన రాజకీయాలకు సంబంధించి ఉండేదన్నారు. చదువులు పలుకుబడుల భాషగా ఉండాలని, బడి పలుకుల భాషలా ఉండొద్దని కాళోజీ అన్నారన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకాడమిక్ (డైరెక్టర్) ప్రొ॥ ఏ.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజంపై పూర్తి అవగాహన కలిగిన కాళోజీ వంటి సాహిత్యకారుల అవసరం ఉందని, కాళోజీ తన సాహిత్యంతో అటు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఇటు ప్రభుత్వంలో ఉన్న పాలకులకు ప్రజాకర్షక నిర్ణయాలు తీసుకునేలా చురకలు వేసేవారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ రిజిస్ట్రార్, డా. జి.లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కాళోజీ స్మారకోపన్యాసానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పలు విభాగాల డిరెక్టర్లు, డీన్స్, విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు సిబ్బంది కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.





| | | | |
|---|---|---|---|
| **Mhatma Jyothirao Phule birth anniversary** | **BC cell- Braou** | **2018** | **25** |

## డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి



అంబేద్కర్ వర్సిటీ న్యూస్, ఏప్రిల్ 11, 2021 : మహాత్మా జ్యోతిరావు ఫూలే 195వ జయంతి సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో "మహాత్మా జ్యోతిరావు ఫూలే" చిత్రపటానికి ఘనంగా పుష్ప నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ డైరెక్టర్ (అకాడమిక్) ప్రొ.ఇ.సుధారాణి, రిజిస్ట్రార్ డా.జి. లక్ష్మారెడ్డి, బి.సి.సెల్ కో-ఆర్డినేటర్ డా.పి.వెంకటరమణ, AVPRC ఇంచార్జి డైరెక్టర్ డా.వడ్డాణం శ్రీనివాస్, యూనివర్సిటీ ఇంజినీర్ లక్ష్మీ ప్రసాద్, పలు విభాగాల అధిపతులు, డీన్స్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు

| | | |
|---|---|---|
| **Haritha Haram Plantation** | **Telangan State Governament** | **2020** |



| | | |
|---|---|---|
| **Prof.G. Ram reddy birth anniversary** | **Dr.BRAOU** | **2020** |

## Prof. G. Ram Reddy Birth Anniversary Celebrations at BRAOU




BRAOU News, December 4, 2020: Dr. B. R. Ambedkar Open University organized of its Founder Vice-Chancellor Prof.G.Ram Reddy Birth Anniversary Celebrations at its campus on Friday December 4, 2020.

Prof. E.Sudharani, Director (Academic) BRAOU, Dr.Banoth Lal Director Student Services, Dr. Vaddanam Srinivas, Prof.Shakeela Khanam, Smt.N.Hema Bhanu, Finance Officer, Prof.I.Anand Pawar, All the Directors, Deans, Heads of Branches, Teaching and Non-Teaching Staff Members, representatives of service associations garlanded the Prof.G.Ram Reddy Portrait and offered rich floral tributes..



## సమస్యలపై ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం : ప్రొ. పద్మజా షా

## అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా మహిళా దినోత్సవం

అంబేద్కర్ వర్సిటీ న్యూస్, మార్చ్ 11, 2020: స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలు అయినా సమాజంలో మహిళలకు న్యాయం జరగట్లేదని ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగ మాజీ ప్రొఫెసర్ డా. పద్మజా షా పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె "పౌర సమాజంలో మహిళల పాత్ర" అనే అంశంపై ప్రసంగించారు. డా. పద్మజా షా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని ప్రభుత్వాలు జీర్ణించుకోలేక పోతున్నాయని, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పైన జరుగుతున్న అఘాయిత్యాలను ప్రస్తావిస్తూ పౌర సమాజం స్పందిస్తున్న తీరును వివరించారు. దిశ కేసు, నిర్భయ, అమృత ప్రియుడు ప్రణయ్ హత్య కేసు, ఆయేషా మీరా కేసులను ఉదహరించారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ, ప్రధాన కార్యదర్శి ఏనుగు నరసింహా రెడ్డి, గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు అయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా స్త్రీ-పురుష నిష్పత్తి ఆందోళన కలిగిస్తోందని అభిప్రాయ పడ్డారు. కార్యాలయంలో పని చేసే మహిళల సంఖ్య పెరుగుతున్నా, కుటుంబంలో మహిళల పాత్ర, భాధ్యత తగ్గట్లేదని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రో.ఇ సుధారాణి, డైరెక్టర్ (సి.యస్.టీ.డి), అధ్యక్షత వహించారు. ఆమే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత, పేద మహిళల జీవన స్థితిగతులను వివరించారు. ఉమెన్ దేవలప్మెంట్ సెంటర్ ఇంచార్జ్, డా. యస్. రజని సంస్థ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మృదుల, "సాహిత్యంలో స్త్రీ" అనే అంశంపై ప్రసంగిస్తూ, స్త్రీ లేనిదే సాహిత్యం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బృందంలో ఆధ్వర్యం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో మహిళా ఉద్యోగులు, డైరెక్టర్స్, డీన్స్, అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకుల పాల్గొన్నారు.

22 Opvarsity News Newsletter

| | | |
|---|---|---|
| **Haritha Haram Plantation** | **Telangan State Governament** | **2021** |







## CHILD CRECHES MUST BE MAINTAINED IN THE UNIVERSITIES:

**Dr.Rajulben L. Desai,** Hon'ble Member, National Commission for Women, New Delhi



BRAOU News, February 15, 2021: How to face sexual harassment at work place training programme is organized by National Commission for Women, New Delhi at Dr.B.R Ambedkar Open University Campus, Jubilee Hills, Hyderabad-on 15February (Monday).

Dr. Rajulben L.Desai, Member, National Commission for Women, New Delhi, has conducted a session on "How to face sexual harassment at work place" 13 universities from Telangana state have participated in the training programme. Dr. Rajulben has through light on the latest judgment of supreme court and stressed the need of the internal committee to universities. The responsibilities of the internal committee members is emphasized by the Dr.Rajulben she was shared several instances from different nations in context of Sexual harassment at work place and how the government have responded to those incidents. Dr.Rajulben narrated the success stories of national commission for women in providing justice to the deprived women of different states. She stressed that child crèches must be maintained in the universities. Legal awareness programmes need to organized by the Universities for the sensitization of employees and students. Dr.Rajulben urged to utilizes the services provided by the central government for the safety and security of women. She has through light on the functioning of sakhi one stop centres which are working for the safety of women.

Smt. Rasool, Secretary, Telangana State commission has through light on different initiatives taken up by government of Telangana state. She urged the university faculty members and internal committee members to brining in awareness and utilized the services. The participant of different universities involved actively in the discussions.

Dr.N.Rajini, welcomed the guests and introduced the chief guests, Dr.G. Laxma Reddy, Registrar Guests of Honors, Prof. E. Sudha Rani, Director (Academic) shared their opinion and Dr. Pallavi Kabde proposed the vote of thanks.

**BRAOU STUDY CENTRES WORKING HOURS**
**Tuesday to Saturday:**
11.00 a.m. to 5.30 p.m.
**Sundays:**
09.00 a.m. to 5.00 p.m.
Every Monday and Tuesday after Second Saturday is a Holiday

| | | |
|---|---|---|
| **Republic day celebrations** | **DrBRAOU** | **2021** |

## REPUBLIC DAY CELEBRATIONS AT BRAOU





BRAOU News, January 26, 2021 : Prof. E. Sudha Rani, Director (Academic), Dr. B. R. Ambedkar Open University hosting the National Flag on the occasion of 72nd Republic Day at the Campus on Sunday and addressed the Staff Members and extended Republic Day greetings to the Staff. Dr. G. Laxma Reddy, Registrar In-Charge, Teaching and Non-Teaching Staff members, Directors, Deans, Heads of Branches and representatives of University Service Associations attended the Republic Day Celebrations.



Release of New Year Diary and Calandar - 2020 at BRAOU

| Cancer Awareness programme | MNJ Cancer Hospitals | 2021 |
|---|---|---|









| | | |
|---|---|---|
| **Haritha Haram Plantation** | **Telangan State Governament** | **2022** |



| | | |
|---|---|---|
| **Organ donation awareness** | **Gandhi Hospitals** | **2022** |










